టెట్ – పేపర్ 1

# వైయుక్తిక భేదాలు - ప్రజ్ఞ

1. ప్రతీ తరగతిలో బోధనాంశానికి ఓ గది ఉండాలని, ఇది ప్రయోగశాలలా ఉండాలని సూచించే విద్యా ప్రణాళిక?
   ఎ) డాల్టన్ ప్రణాళిక బి) విన్నెట్రా ప్రణాళిక సి) గారీ ప్రణాళిక డి) మోరిసన్ ప్రణాళిక
2. 'చేతి రుమాలుపై బొమ్మలు అల్లిన వనిత లుంగీపై కూడా బొమ్మలను అల్లగలదు' అని తెలియజేసే సిద్ధాంతం?
   ఎ) ద్వికారకం బి) బహుకారక సి) సమరూప డి) సామాన్యీకరణ
3. వినోద్‌కు విజ్ఞానశాస్త్రంలో 90 మార్కులు, గణితంలో 100 మార్కులు, ఆంగ్లంలో 40 మార్కులు. ఒక్కొక్క సబ్జెక్టులో ఒక్కొక్క విధంగా మార్కులు వచ్చాయి. దీనికి గల కారణం?
   ఎ) వ్యక్తి అంతర భేదాలు బి) అంతర వ్యక్తి భేదాలు సి) లింగ భేదాలు డి) ఆర్థిక పరిస్థితులు
4. అరుణ్ అనే విద్యార్థి సిగరెట్ పెట్టెలతో మంచి నమూనాలను తయారుచేసి ప్రదర్శిస్తాడు. ఇతనిలోని ప్రజ్ఞ?
   ఎ) సామాజిక ప్రజ్ఞ బి) అమూర్త ప్రజ్ఞ సి) యాంత్రిక ప్రజ్ఞ డి) పరిసరాల ప్రజ్ఞ
5. వైయక్తిక భేదాలను గుర్తించడానికి ముఖ్య కారకం?
   ఎ) వైఖరులు బి) అభిరుచి సి) ప్రజ్ఞ డి) సహజ సామర్థ్యాలు
6. పాలు తాగడానికే కాదు, టీ తాగడానికి, కాఫీ తాగడానికి, పెరుగు తయారీకి, మజ్జిగ తయారీకి అని వివిధ రకాల ఉపయోగాలు చెప్పిన పావని అనే అమ్మాయిలో మానసిక ప్రక్రియ పేరు?
   ఎ) సహజ సామర్థ్యం బి) వైఖరి సి) సమైఖ్య ఆలోచన డి) విభిన్న ఆలోచన
7. భారతదేశంలోని నిరక్షరాస్యులను పరిశీలించే ప్రజ్ఞ పరీక్ష?
   ఎ) ఆర్మీ బీటా పరీక్ష బి) ఆర్మీ ఆల్ఫా పరీక్ష
   సి) భాటియా ప్రజ్ఞా పరీక్ష డి) ఆర్మీ జనరల్ క్లాసిఫికేషన్ పరీక్ష
8. సృజనాత్మక అంతిమ లక్ష్యం?
   ఎ) కొత్త వస్తువు బి) విభిన్న ఆలోచన సి) నిరూపణం డి) భవిష్యత్తు తెలపడం
9. మొట్టమొదట మానవశాస్త్ర ప్రయోగశాలను స్థాపించింది?
   ఎ) జేమ్స్ బి) గాల్టన్ సి) బినే డి) ఊంట్
10. సాంఘీకమితి అనేది?
    ఎ) అభిరుచి మాపని బి) వైఖరి మాపని
    సి) అలవాట్ల మాపని డి) సహజ సామర్థ్య మాపని

11. పాఠశాల సమయంలో విద్యార్థి యొక్క దైనందిన కార్యక్రమంలో పాల్గొనాలని, రాసుకొని, అనుసరిస్తూ ఉండాలని, తన లక్ష్యాలను నిర్ణయించుకోవడం ఏ రకమైన ఆలోచన?

ఎ) మూర్త ఆలోచన బి) ఊహాలోచన సి) విభిన్న ఆలోచన డి) తార్కిక ఆలోచన

12. సాంఘీక సంస్థలకు పునాదిరాళ్లు వంటివి ఏవి?

ఎ) వైఖరులు బి) అభిరుచులు సి) ప్రజ్ఞ డి) సహజ సామర్థ్యాలు

13. భౌతిక భేదాలనే కాక, మానసిక భేదాలను బట్టి విద్యా బోధన ఉండాలని సూచించింది ఎవరు?

ఎ) ఠాగూర్ బి) ప్లాటో సి) బినే డి) రూసో

14. మానసిక వయస్సు అనే భావనను మొదట కల్పించినవారు?

ఎ) టర్మన్ బి) బినే సి) సైమన్ డి) స్టెర్న్

15. కథానాయకుడు తను ఊహించిన అంశాలను, తగిన ఆధారాలతో సరిపోల్చుకునే దశ ఏది?

ఎ) భావోత్పత్తి బి) నిరూపణం సి) సన్నహస్థితి డి) అంతరదృష్టి

16. ప్రజాస్వామ్య విలువలను తెలుసుకున్న విద్యార్థి, ఆ దిశలోనే ప్రయాణించాలని సానుకూలంగా స్పందించాడు. ఆ విద్యార్థిలో కలిగే మార్పు?

ఎ) విలువలు బి) అభిరుచి సి) వైఖరి డి)

17. ప్రతిచర్యా కాలం, స్మృతి, సంవేదనాలపై ప్రత్యేక పరీక్షలు రూపొందించినవారు?

ఎ) కాటిల్ బి) ఆల్‌పోర్ట్ సి) గెసెల్ డి) ఎబ్బింగ్ హాస్

18. వయోజనుల కోసం ప్రథమంగా ప్రజ్ఞా పరీక్షలు తయారుచేసింది?

ఎ) భాటియా బి) వెస్లర్ సి) డేల్‌కార్నేజీ డి) గెసెల

19. విద్యార్థి మానసిక వయస్సు 12 సంవత్సరాలు. అతని శారీరక వయస్సు 10 సంవత్సరాలు అయితే అతని I.Q. ఎంత?

ఎ) 100 బి) 120 సి) 80 డి) 140

20. ప్రజ్ఞ వివేకాలను నిర్ణయించే కారకాలు ఎన్ని ఉంటాయని థారన్‌డైక్ చెప్పాడు?

ఎ) 4 బి) 3 సి) 2 డి) 1

21. సతీష్ అనే విద్యార్థి సాంఖ్యక శాస్త్రంలో మంచి మార్కులు తెచ్చుకుంటాడు. దీనితో పాటు ఆ శాస్త్రం పట్ల తీవ్ర అభిరుచికి కారణం?

ఎ) జి-కారకం బి) ఎస్-కారకం సి) జి, ఎస్ – కారకం డి) I.Q. కారకం

22. 1905లోని ప్రజ్ఞా మాపనంలోని అంశాలు?

ఎ) 56 బి) 30 సి) 90 డి) 129

23. సాంఘీక విషయాలకు ప్రవర్తించే సంసిద్ధతమే వైఖరి అన్నవారు?

ఎ) థర్‌స్టన్ బి) లెకర్ట్ సి) గట్‌మాన్ డి) మోహరన్స్

24. ఒక్కొక్క ప్రత్యేక అంశాన్ని పరీక్షించడానికి ఉపయోగించే పరీక్షలు

ఎ) గేసెల్ మాపని బి) క్యాటిల్ శైశవ మాపని

సి) భాటియా మాపని డి) బ్యాటరీ పరీక్షలు

25. ప్రజ్ఞకు నాలుగు గుణాలు ఉంటాయని తెలిపిన మనోవిజ్ఞానికులు?

ఎ) థర్‌స్టన్ బి) థారన్‌డైక్ సి) స్పియర్‌మన్ డి) బీనే

26. గణేష్ అనే విద్యార్థి గణితంలో మంచి మార్కులు సంపాదించాడు. మిగతా సబ్జెక్టుల్లో కూడా మంచి మార్కులు సంపాదిస్తాడు అనే ప్రవచనాన్ని సమర్థించిన ప్రజ్ఞా సిద్ధాంతం?

ఎ) ఏక కారక బి) ద్వికారక సి) బహుకారక డి) సమూహిక కారక

27. GATBలో ఉప పరీక్షల సంఖ్య?

ఎ) 10 బి) 12 సి) 14 డి) 16

28. ప్రజ్ఞా పరీక్షలో మొదటి మెట్టు?

ఎ) అంశాల సప్రమానత తెలుసుకోవడం బి) అంశాలను ఎన్నుకోవడం

సి) అంశాలను కష్టతరం బట్టి పేర్చడం డి) జ్ఞానం

29. ప్రజ్ఞ 21 సంవత్సరాల వరకు ఆగిపోతుందని సూచించినవారు?

ఎ) బినే బి) హార్లాక్ సి) స్టెర్న్ డి) టర్మన్

30. థారన్‌డైక్ రూపొందించిన CAVD మాపనిలో ‘C’ అంటే?

ఎ) పదజాలం బి) నిర్దేశాలు సి) గణిత వివేచన డి) వాక్యపూరణం

31. యాంత్రిక ఆలోచన ప్రక్రియ?

ఎ) విభిన్న ఆలోచన బి) సమైక్య ఆలోచన సి) సహజ సామర్థ్యం డి) వైఖరి

**జవాబులు**

1) ఎ 2) సి 3) ఎ 4) సి 5) సి 6) డి 7) సి 8) ఎ 9) బి 10) బి 11) బి 12) ఎ 13) డి 14) బి 15) బి 16) సి 17) ఎ 18) బి 19) బి 20) ఎ 21) బి 22) డి 23) డి 24) డి 25) బి 26) ఎ 27) బి 28) బి 29) బి 30) డి 31) బి